అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శుక్రవారం 31, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :304 | పేజీలు :05



భూపాలపల్లిలో
# గద్దర్ విగ్రహం

ఘనంగా ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి

గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## సోది వద్దు దమ్ముంటే అసెంబ్లీకి రా..



- కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్
- సరిగ్గా నిలబడితే చాలు.. కొట్టేడు దేవుడెరుగు
- మాజీ సీఎం చెల్లని వెయ్యి రూపాయల నోటు
- బీఆర్ఎస్ అధినేతపై ముఖ్యమంత్రి ఫైర్

02



## నేను కొడితే మాములుగా ఉండదు

- రేవంత్‌రెడ్డికి కేసీఆర్ మాస్ వార్నింగ్
- ఇన్నాళ్లూ మౌనంగా, గంభీరంగా గమనిస్తున్నా..
- నమ్మి ఓటేస్తే మంచి గుణపాఠం దక్కింది
- ఇక లాభంలేదు.. ప్రత్యక్ష పోరాటాలే..
- ఫిబ్రవరి చివరిలో భారీ బహిరంగ సభ
- మన విజయం తెలంగాణ ప్రజల విజయం
- బీఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు

02

# నన్నేం చేయలేరు

## మంత్రి, కలెక్టర్‌కు చెప్పినా ఏం కాదు

- వెంకటాపురం ప్రాజెక్టు సీడీపీవోగా పనిచేసిన కాలంలో అనేక అక్రమాలు
- తప్పుడు రికార్డులతో మాయాజాలం
- సంక్షేమాధికారిపై చర్యలు తీసుకోవాలని బాధితుల వేడుకోలు
- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదులు


ములుగు జిల్లా డీడబ్ల్యూవో ఇష్టారాజ్యం

సిబ్బంది నుంచి నెలనెలా వసూళ్లు !

ప్రశ్నించిన ఉద్యోగులకు వేధింపులు

కులంపేరుతోనూ దూషణలు

02



ములుగు జిల్లా ఇన్‌చార్జి సంక్షేమశాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కూచన శిరీషపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డీడబ్ల్యూవో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. కిందిస్థాయి సిబ్బంది నుంచి వసూళ్లకు పాల్పడటం, ప్రశ్నించిన ఉద్యోగులను వేధించడం నిత్యకృత్యంగా మారినట్లు తెలుస్తోంది. గ్రేడ్ 2 సూపర్‌వైజర్, పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్‌ను గుప్పిట్లో పెట్టుకొని పెద్దఎత్తున అక్రమాలకు తెరలేపారని ప్రచారం జరుగుతోంది. గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ డీడబ్ల్యూవోపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కలెక్టర్, మంత్రి కూడా నన్నేం చేయలేరని, నేను జూనియర్ అయినప్పటికీ కావాలనే వారిద్దరూ డీడబ్ల్యూవోగా నియమించారని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక తాను వసూలు చేసే డబ్బుల్లో వారికి కూడా వాటాలు పంచుతానని బహిరంగంగా పేర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే డీడబ్ల్యూవో అవినీతిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తాజాగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌కు జిల్లాలోని ఓ సీడీపీవో ఫిర్యాదు చేయడం డిపార్ట్‌మెంట్‌లో చర్చనీయాంశం అవుతోంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



## ఓవైపు తనిఖీలు.. మరోవైపు అక్రమ వసూళ్లు..!

03

- ఇసుక క్వారీల్లో ఆగని లోడింగ్ ఛార్జీల దందా
- అధికారుల ముందే క్వారీల్లో అక్రమ వసూళ్లు
- తూతూ మంత్రంగానే అధికారుల తనిఖీలు
- లోపాయికార ఒప్పందమేనంటూ ఆరోపణలు
- ఆగేదేలే అంటున్న ఇసుక కాంట్రాక్టర్లు

మహదేవపూర్ మండలంలోని క్వారీల్లో అక్రమ వసూళ్లు ఆగడం లేదు. ఓవైపు మైనింగ్, టీజీఎండీసీ శాఖల అధికారులు తనిఖీలు చేపడుతుండగానే మరోవైపు దర్జాగా లోడింగ్ ఛార్జీల పేరుతో కాంట్రాక్టర్లు అక్రమ వసూళ్లకు పాల్పతున్న తీరు చర్చనీయాంశమవుతున్నది. తనిఖీలకు వచ్చిన అధికారుల ముందే కాంట్రాక్టర్లు బరితెగించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న తీరు ఔరా అనిపిస్తున్నది. ఆయా క్వారీల్లో కాంట్రాక్టర్లు శుక్రవారం ఒక్కో లారీకి రూ.2500 చొప్పున లోడింగ్ ఛార్జీలు వసూలు చేస్తుండగా అక్కడే ఉన్న అధికారులు మౌనంగా ఉన్న తీరు ప్రస్తుతం విమర్శలకు తావిస్తోంది. అక్రమాలపై చర్యలు తీసుకునే అధికారుల కళ్ల ముందే కాంట్రాక్టర్లు రెచ్చిపోగా కళ్ళు లేని కబోదుల్లా సంబంధిత అధికారులు వ్యవహరించి వత్తాసు పలికినట్లుగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

– అక్షర దర్బార్, కాటారం

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# నన్నేం చేయలేరు!

- మంత్రి, కలెక్టర్‌కు చెప్పినా ఏం కాదు
- ములుగు జిల్లా డీడబ్ల్యూవో ఇష్టారాజ్యం
- సిబ్బంది నుంచి నెలనెలా వసూళ్లు !
- ప్రశ్నించిన ఉద్యోగులకు వేధింపులు
- కులంపేరుతోనూ దూషణలు
- వెంకటాపురం ప్రాజెక్టు సీడీపీవోగా పనిచేసిన కాలంలో అనేక అక్రమాలు
- తప్పుడు రికార్డులతో మాయాజాలం
- సంక్షేమాధికారిపై చర్యలు తీసుకోవాలని బాధితుల వేడుకోలు
- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదులు




అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : ములుగు జిల్లా ఇన్‌చార్జి సంక్షేమశాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కూచన శిరీష‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డీడబ్ల్యూవో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. కిందిస్థాయి సిబ్బంది నుంచి వసూళ్లకు పాల్పడటం, ప్రశ్నించిన ఉద్యోగులను వేధించడం నిత్యకృత్యంగా మారినట్లు తెలుస్తోంది. గ్రేడ్ 2 సూపర్‌వైజర్, పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్‌ను గుప్పిట్లో పెట్టుకొని పెద్దఎత్తున అక్రమాలకు తెరలేపారని ప్రచారం జరుగుతోంది. గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ డీడబ్ల్యూవోపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కలెక్టర్, మంత్రి కూడా నన్నేం చేయలేరని, నేను జూనియర్ అయినప్పటికీ కావాలనే వారిద్దరూ డీడబ్ల్యూవోగా నియమించారని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక తాను వసూలు చేసే డబ్బుల్లో వారికి కూడా వాటాలు పంచుతానని బహిరంగంగా పేర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే డీడబ్ల్యూవో అవినీతిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తాజాగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌కు జిల్లాలోని ఓ సీడీపీవో ఫిర్యాదు చేయడం డిపార్ట్‌మెంట్‌లో చర్చనీయాంశం అవుతోంది.

## ఇష్టారాజ్యం..

ములుగు జిల్లా ఇన్‌చార్జి సంక్షేమశాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కూచన శిరీష గతంలో వెంకటాపురం ప్రాజెక్టు సీడీపీవోగా పనిచేశారు. ఈసమయంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారనే విమర్శలున్నాయి. ప్రాజెక్టు పరిధిలోని పర్సికగూడెం, శాంతినగర్, గోదావరం, ఏదిర, రంగరాజుపురం సెంటర్లకు కొన్నింటిలో అద్దె లేకున్నా, మరికొన్ని సెంటర్లు ఏమాత్రం నడవకున్నా తప్పుడు పత్రాలు చూపి భారీగా దండుకున్నారనే ఆరోపణలున్నాయి. తనకు అనుకూలంగా గ్రేడ్ – 2 సూపర్‌వైజర్, పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్‌ను గుప్పిట్లో పెట్టుకొని కిందిస్థాయి సిబ్బంది నుంచి నెలనెలా వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. అంగన్‌వాడీ కేంద్రాల ట్రైనింగ్ డబ్బులు ఇవ్వకుండా తన స్వంతానికి వాడుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. దీనిపై ప్రశ్నించిన అంగన్‌వాడీ టీచర్లను, సీడీపీవోలను టార్గెట్ చేసి వేధింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. రిపబ్లిక్ డే సందర్భంగా సంబంధిత సీడీపీవోకు తెలియకుండానే అవార్డులకు అనర్హులను ఎంపికచేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తనకు అనుకూలంగా ఉన్న వాళ్ల లిస్టు మాత్రమే పంపి, అర్హులకు అన్యాయం చేశారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెలవుల మంజూరులోనూ వివక్ష చూపుతూ వేధిస్తున్నారని వాపోతున్నారు. కాంట్రాక్టుల్లో, అంగన్‌వాడీ కేంద్రాల అద్దెలోనూ కమీషన్లు పుచ్చుకుంటున్నట్లు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

## కులం పేరుతో వేధింపులు..

సంక్షేమశాఖ అధికారి కూచన శిరీష ఆగడాలకు అంతేలేదని జిల్లాలోని ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ఆరోపిస్తున్నారు. డీడబ్ల్యూవో నిర్ణయాలను ఇదేంటని ప్రశ్నించిన ఉద్యోగులపై కక్షకట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకు చెందిన మంత్రితోపాటు కలెక్టర్ తనకు తెలుసని, మీరు చెప్పుకున్నా వారు నన్నేం చేయరని బెదిరింపులకు పాల్పడడమేగాక కొందరు మహిళా ఉద్యోగులను కులం పేరుతో దూషిస్తున్నట్లు వాపోతున్నారు. అంతేగాక తాను వసూలు చేసే డబ్బుల్లో వారికి కూడా వాటాలు పంచుతానని బహిరంగంగా పేర్కొంటున్నారని చెబుతున్నారు. ఈక్రమంలోనే గతంలో కొందరు ఉద్యోగులు ధైర్యంచేసి డీడబ్ల్యూవో అక్రమాలపై ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఆమెపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈక్రమంలోనే తాజాగా రెండు రోజుల కింద ఓ సీడీపీవో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేయడం డిపార్ట్‌మెంట్‌లో చర్చనీయాంశం అవుతోంది. ఇప్పటికైనా సదరు అధికారిణిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

# సోది వద్దు
## దమ్ముంటే అసెంబ్లీకి రా..

- కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్
- సరిగ్గా నిలబడితే చాలు.. కొట్టుడు దేవుడెరుగు
- మాజీ సీఎం చెల్లని వెయ్యి రూపాయల నోటు
- బీఆర్ఎస్ అధినేతపై ముఖ్యమంత్రి ఫైర్



అక్షర దర్బార్, హైదరాబాద్: కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఫాం హౌస్‌లో ఉండి వచ్చిన వాళ్లందరికీ సోది చెప్పుడు కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రా .. చర్చిద్దాం అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ కోసం రాష్ట్రంలో ఎవరూ ఎదురుచూడటం లేదని, ఆయన చెల్లని వెయ్యి రూపాయల నోటు లాంటి వాడని సీఎం రేవంత్ సెటైర్ వేశారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా తులం బంగారానికి అమ్ముడుపోయారని అన్నందుకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు.

## జాలేస్తోంది..

పోల్ పెడితే కాంగ్రెస్ కన్నా బీఆర్ఎస్ కే ఎక్కువ ఓట్లు వచ్చాయని సోషల్ మీడియా లైకులు చూసి సంబరపడుతున్న ఈ పెద్దాయన మానసిక పరిస్థితి చూస్తే జాలేస్తోందన్నారు. సల్మాన్ ఖాన్ కు.. రాఖీ సావంత్ పోల్ పెడితే...రాఖీ సావంత్ కే ఎక్కువ ఓట్లు వచ్చాయని రేవంత్ సెటైర్ వేశారు. మైసమ్మకు, జహంగీర్ పీర్ దర్గాలకు మేకపోతులను వదిలినట్లు కేటీఆర్, హరీష్ రావులను కేసీఆర్ వదిలిండని సెటైర్ వేశారు. ప్రభుత్వం చేసిన మంచి పనులకు అభినందించడం ఇష్టం లేకపోతే ఫామ్ హౌస్ లోనే పండుకోవాలని ఎవరూ అడగడం లేదన్నారు. కేసీఆర్ చేసిన రుణమాఫీ మిత్తికే సరిపోయిందని, ఈ అబద్దాల వల్లే ఒక్క ఎంపీ సీటు కూడా రాకుండా దారుణంగా ఓడిపోయారని మండిపడ్డారు.

# చనిపోయి చూపునిచ్చిన చంద్రారెడ్డి

- మృతుడి కుటుంబ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని నారాయణపూర్ గ్రామంలో పంచాయితీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తిరుమలగిరి గ్రామానికి చెందిన గంగుల చంద్రారెడ్డి సంస్మరణ సభను వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ పరకాల కన్వీనర్ లయన్ గుంటోజు వెంకటనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా వచ్చిన బంధు మిత్రులకు అతిథులుగా విచ్చేసిన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్య అతిథి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ చేతులమీదుగా జ్ఞాపికను నేత్రదాత తమ్ముడు కాంగ్రెస్ నాయకులు గంగుల రమణారెడ్డి,మృతుడి చంద్రారెడ్డి కుమార్తెలు ప్రవలిక, స్రవంతి లకు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాజీ సర్పంచ్ కట్లరాణి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీల అధ్యక్షులు నిమ్మల విజేందర్ బుగులోని జాతర చైర్మన్ రౌంటాల వెంకటస్వామి ఎం ఆర్ పి ఎస్ రౌంటాల రఘుపతి మరియు తిరుమలగిరి గ్రామ ప్రజలు గ్రామ కార్యదర్శులు పాల్గొని నేత్ర దాతకు నివాళులు అర్పించి అభినందనలు తెలిపారు.

# నేను కొడితే మామూలుగా ఉండదు

- రేవంత్ రెడ్డికి కేసీఆర్ మాస్ వార్నింగ్
- ఇన్నాళ్లూ మౌనంగా గమనిస్తున్నా..
- నమ్మి ఓటేస్తే మంచి గుణపాఠం దక్కింది
- ఇక లాభంలేదు.. ప్రత్యక్ష పోరాటాలే..
- ఫిబ్రవరి చివరిలో భారీ బహిరంగ సభ
- మన విజయం తెలంగాణ ప్రజల విజయం
- బీఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు



అక్షరదర్బార్, ఎర్రవెల్లి : రేవంత్ సర్కార్‌కు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తాను కొడితే మామూలుగా ఉండదని, గట్టిగా కొట్టడం తనకు ఉన్న అలవాటు అని చెప్పారు. తాను ఇంతకాలం మౌనంగా, గంభీరంగా ఈ ప్రభుత్వాన్ని గమనిస్తున్నానని అన్నారు. ఫిబ్రవరి నెల చివరిలో తెలంగాణలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఇవాళ (శుక్రవారం) జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. కోహీర్ , జహీరాబాద్, ఝరాసంఘం, మొగుడాంపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం. రాబోయే రోజుల్లో విజయం మనదే. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కండి అంటూ గులాబీ దళపతి శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ప్రాజెక్టులు పడుకున్నాయి

సంగమేశ్వరం, బసవేశ్వరం, కాళేశ్వరం ఎండబెడుతున్నారు. భూములు ధరలు అమాంతం పడిపోతున్నాయి. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్ట్ టెండర్లను.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆపింది. కరోనాలో కూడా రైతుబంధు ఇచ్చి.. రైతుల కోసం మంచి పథకాలు తెస్తే అంతా గంగలో కలిసిపోయింది. గురుకుల హాస్టల్లో తిండి బాగా లేక.. పిల్లలు అనారోగ్యం బారినపడుతున్నారు. బీఆర్ఎస్ రాజకీయాల కోసం పుట్టింది కాదు. ఇక లాభంలేదు.. ప్రత్యక్ష పోరాటాలే. కాంగ్రెస్ పాలనలో రైతుబంధుకి రాంరాం. దళితబంధుకి జైభీమ్ చెప్పేశారు. తులం బంగారం పథకం గోవిందా. కాంగ్రెస్ పాలనపై అంతటా అసంతృప్తి. అన్నివర్గాలను ముంచిన పార్టీ కాంగ్రెస్. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్లైంది. కాంగ్రెస్ పాలనపై దండయాత్ర చేద్దాం. తెలంగాణలో ఏ ఒక్క పథకం సరిగ్గా అమలుకావడం లేదు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంది అని రేవంత్ ప్రభుత్వంపై కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనని, మన విజయం తెలంగాణ విజయం కావాలని అన్నారు. నిన్న కాంగ్రెస్ వాళ్లు పోలింగ్ పెడితే మనకే ఎక్కువ ఓటింగ్ వచ్చిందన్నారు. కాంగ్రెస్ వాళ్లు దొరికితే జనం కొట్టేట్టు ఉన్నారని హాట్ కామెంట్ చేశారు.



## ఓవైపు తనిఖీలు..
# మరోవైపు అక్రమ వసూళ్లు..!

- ఇసుక క్వారీల్లో ఆగని లోడింగ్ ఛార్జీల దందా
- అధికారుల ముందే క్వారీల్లో అక్రమ వసూళ్లు
- తూతూ మంత్రంగానే అధికారుల తనిఖీలు
- లోపాయికార ఒప్పందమేనంటూ ఆరోపణలు
- ఆగేదేలే అంటున్న ఇసుక కాంట్రాక్టర్లు

అక్షర దర్బార్,కాటారం : మహదేవపూర్ మండలంలోని క్వారీల్లో అక్రమ వసూళ్లు ఆగడం లేదు.ఓవైపు మైనింగ్,టీజీఎండీసీ శాఖల అధికారులు తనిఖీలు చేపడుతుండగానే మరోవైపు దర్జాగా లోడింగ్ ఛార్జీల పేరుతో కాంట్రాక్టర్లు అక్రమ వసూళ్లకు పాల్పతున్న తీరు చర్చనీయాంశమవుతున్నది.తనిఖీలకు వచ్చిన అధికారుల ముందే కాంట్రాక్టర్లు బరితెగించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న తీరు ఔరా అనిపిస్తున్నది. ఆయా క్వారీల్లో కాంట్రాక్టర్లు శుక్రవారం ఒక్కో లారీకి రూ.2500 చొప్పున లోడింగ్ ఛార్జీలు వసూలు చేస్తుండగా అక్కడే ఉన్న అధికారులు మౌనంగా ఉన్న తీరు ప్రస్తుతం విమర్శలకు తావిస్తోంది.అక్రమాలపై చర్యలు తీసుకునే అధికారుల కళ్ల ముందే కాంట్రాక్టర్లు రెచ్చిపోగా కళ్ళు లేని కబోదుల్లా సంబంధిత అధికారులు వ్యవహరించి వత్తాసు పలికినట్లుగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

### ఆగేదేలే అంటున్న కాంట్రాక్టర్లు..!

మహదేవపూర్ మండలంలో ఇసుక క్వారీలను దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఆగేదేలే అంటూ భీంకం ప్రదర్శిస్తున్నట్లుగా విమర్శలు గుప్పుమంటున్నాయి .వ్యవస్థను తాము శాసిస్తున్నామని మమ్మల్నీ ఎవరేం చేస్తారంటూ ఓపెన్ గా ఛాలెంజ్ విసురుతున్నట్లుగా వ్యవహరిస్తున్నగా వినిపిస్తోంది .ఇసుక క్వారీల్లో ఏం చేసినా మాదే నడుస్తుందని ఇక్కడ మేం చెప్పిందే వేదమన్నట్లుగా ప్రవర్తిస్తున్నట్లుగా తెలుస్తోంది .అందుకు సాక్షాత్కారమే శుక్రవారం తనిఖీలకు వచ్చిన అధికారుల ముందే లోడింగ్ ఛార్జీల పేరుతో వసూళ్లకు పాల్పడిన తీరు.క్వారీలకు సంబంధించి ప్రభుత్వం నుండి రావాల్సిన బిల్లుల్లో జాప్యం ఏర్పడుతుందని లోడింగ్ ఛార్జీలు,ఎక్స్ ట్రా బకెట్ల దందా దర్జాగా నడుపుకోండని అధికారులే ప్రోత్సహిస్తున్నట్లుగా కాంట్రాక్టర్లు బహిరంగంగానే చెబుతున్నారు.దీంతో ఆయా ఇసుక క్వారీల్లో కాంట్రాక్టర్ల బిజినెస్ అడ్డూ అదుపులేకుండా సాఫీ గా సాగుతుండగా చూస్తూ ఊరుకోవడమేనంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

### తూతూ మంత్రంగానే తనిఖీలు ...!

ఇసుక క్వారీల్లో మైనింగ్,టీజీఎండీసీ అధికారులు తూతూ మంత్రంగానే తనిఖీలు నిర్వహిస్తున్నట్లుగా సమాచారం.గత కొన్ని నెలలుగా ఇసుక క్వారీల్లో ఎక్స్ ట్రా బకెట్,లోడింగ్ ఛార్జీల పేరుతో దందా నడుస్తుండగా వాటిని అరికట్టేందుకే క్వారీల్లో అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టినట్లుగా అంతటా భావించారు.అయితే అందుకు విరుద్ధంగా అధికారులు చర్యలు తీసుకోకపోగా ఏకంగా వారి కళ్ల ముందే కాంట్రాక్టర్లు లోడింగ్ ఛార్జీలు వసూళ్లు చేయడంపై పలు అనుమానాలకు దారి తీసింది. కాగా సంబంధిత అధికారులకు,కాంట్రాక్టర్ల మధ్య లోపాయికార ఒప్పందంతోనే క్వారీల్లో నామమాత్రపు తనిఖీలు చేపట్టినట్లుగా విమర్శలు వెలువెత్తుతుండగా అందుకనుగుణంగానే అధికారులు వచ్చామా.. చూశామా.. పోయామా అనే రీతిలో ప్రవర్తించినట్లుగా సమాచారం. తనిఖీల పేరుతో హడావిడి చేయడం వీరికి పరిపాటి అని ఇక్కడి నుండి హైదరాబాద్ వరకు సంబంధిత అధికారులకు అంతా 'మామూలే'నని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం 14 వార్డులో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకట రాణి సిద్దూ,పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ కౌన్సిలర్స్ హరిబాబు, ఆకుదారి మమత,కో ఆప్షన్ సభ్యులు దొంగల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముద్రవేణి సురేష్

## బీసీ రాజకీయ యుద్ధభేరికి తరలిరండి

### టీఎంఎం జిల్లా ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్

అక్షర దర్బార్, మల్హర్ : ఫిబ్రవరి 2న ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధబేరికి ముదిరాజ్ బంధువులు తరలి రావాలని భూపాలపల్లి జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మల్హర్ మండల కేంద్రంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్, ఆకుల నర్సింగం మండల ఉపాధ్యక్షులు కుంట సదానందం మండల యూత్ ప్రధాన కార్యదర్శి దుండి రమేష్ గ్రామ అధ్యక్షులు బొంతల శంకర్ గ్రామ యువత అధ్యక్షులు ముద్రవేణి నితిన్ కుంట భూమయ్య కుంట సాది చిగురికి క్రాంతి కుమార్ గోస్కుల ప్రశాంత్ చొప్పరి రాకేష్ రాజమల్లు ఓదెలు తిరుపతి రాజేష్ పాల్గొన్నారు



## కేయూ రిజిస్ట్రార్ గా ఆచార్య రాంచంద్రం

- అనుభవం, అంకితభావానికి దక్కిన గౌరవం
- నేటితో ముగిసిన మల్లారెడ్డి పదవీకాలం

అక్షరదర్బార్, కేయూ క్యాంపస్: కాకతీయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య వీ రాంచంద్రం నియమితులయ్యారు. ప్రస్తుతం రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్న ఆచార్య మల్లారెడ్డి పదవీకాలం నేటితో ముగిసింది. ఈ నేపథ్యంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు అడ్మినిస్ట్రేషన్ విభాగ సహాయ రిజిస్ట్రార్ ప్రణయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య రాంచంద్రం కేయూ దూర విద్య కేంద్రం డైరెక్టర్‌గా, విద్యా కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు తీవ్రంగా పోటీ పడినప్పటికీ రాంచంద్రంను వరించింది.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో
# సీసీ కెమెరాలను రద్దు చేయాలి

- ఎమ్మెల్యే నాయినికి ప్రైవేట్ కాలేజీల యాజమాన్య ప్రతినిధుల వినతి

అక్షరదర్బార్, హన్మకొండ: ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలని ప్రైవేట్ జూనియర్ కాలేజీల యాజమాన్య ప్రతినిధులు కోరారు. ఈ మేరకు హనుమకొండలోని క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. దీని వల్ల పరీక్షలు రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెంతల అశోక్ రెడ్డి, జక్కుల రాజు, సురేందర్ రెడ్డి, కందకట్ల నరేందర్, ఐలి కర్ణాకర్, సందీప్, చంద్రమౌళి, మురళి తదితరులున్నారు.



### టూవీలర్ మెకానిక్ అసోసియేషన్
## నూతన కమిటీ ఎన్నిక

### నూతన అధ్యక్షుడిగా రమణాచారి



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ కమిటీ ఎన్నికలు శుక్రవారం పరకాల పట్టణంలో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా రమణాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పర్నం నిరంజన్, కోశాధికారిగా వేమునూరి వేణు, కార్యదర్శిగా వీర్ల శ్రీమాన్, ముఖ్య సలహాదారులుగా గోవిందు మనోహర్, వెలకంటి వెంకన్న, మేకల రమేష్ ఎన్నికయ్యారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# గద్దర్ జయంతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నివాళులర్పించారు. మంజూర్ నగర్ సెంటర్లో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హన్మకొండ: ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేయాలని వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. హనుమకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ తో పాటు స్థానిక ప్రయాణ కండిషన్స్ కూడా గమనిస్తూ డ్రైవింగ్ చేయాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరంతో పోల్చితే ప్రమాదాల శాతం తగ్గిందని ఇందులో ముఖ్యంగా ఆర్టీసీ వారి పాత్ర గణనీయంగా ఉందన్నారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయ భాను మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ఒత్తిడి లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలు నివారించి కార్పొరేషన్ మరింత సురక్షితమని తెలియజేయాలన్నారు. ఆర్టీసీ అంటేనే సురక్షిత ప్రయాణమని,ఆ పేరును ఎల్లప్పుడూ కాపాడే బాధ్యత ప్రతి డ్రైవర్ పై ఉందన్నారు. తమ సర్వీస్ లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సుదీర్ఘంగా డ్రైవింగ్ చేసిన రీజియన్ లోని ఉత్తమ డ్రైవర్లను సన్మానించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రత్యేకాధికారి మల్లయ్య

# లక్ష్య సాధనకు కష్టపడాలి

- గిర్నిబావి ఎంజేపీ ప్రత్యేక అధికారి ఓదెల మల్లయ్య

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసిస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని గిర్నిబావి ఎంజేజీటీ గురుకుల ప్రత్యేక అధికారి ఓదెల మల్లయ్య అన్నారు. శుక్రవారం దుగ్గొండి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో ఎంజేపీటీ విద్యార్థులు హాజరై మండల స్థాయిలో ప్రథమ స్థానంలో రామ్ చరణ్, ద్వితీయ స్థానంలో అఖిల్ నిలిచి జిల్లా స్థాయి టెస్ట్ కు ఎంపికయ్యారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, ఏటీపీ సతీష్, డిప్యూటీ వార్డెన్ శ్రీలత ఉపాధ్యాయులు అభినందించారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ నాయకులు

# బీసీ సభకు తరలిరావాలి

- ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య

అక్షర దర్బార్,తొర్రూరు : ఫిబ్రవరి 2న వరంగల్ లో జరిగే బీసీ సభకు ముదిరాజ్ లు భారీగా తరలిరావాలని ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బీసీ రాజకీయ యుద్ధభేరి ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 2న వరంగల్ లో జరగబోయే బీసీ సభకు అధిక సంఖ్యలో ముదిరాజ్ లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్రమూర్తి, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి సాదు రాములు, తొర్రూరు గౌరవ సలహాదారులు కొండా వెంకన్న, చెర్లపాలెం సొసైటీ సెక్రటరీ పులుగుజ్జ మహేష్, నాయకులు పులుగుజ్జ రాంచంద్రు, కాగు నవీన్, గుంటుక వెంకటేష్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి టూరిజం హబ్గా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. పర్యాటక శాఖ ద్వారా మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. గణపురం చెరువు, పాండవుల గుట్ట వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. కొడవటంచలో రాష్ట్ర పర్యాటక శాఖ ద్వారా విడుదలైన బడ్జెట్ వినియోగించాలనే అంశంపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వద్ద అవసరమైన ఏర్పాట్లు, మైలారం ప్రాంతంలోని అభివృద్ధి పనులకు అటవీ శాఖ భాగస్వామ్యం, పాఠశాలలు, కాలేజీల్లో యువ టూరిజం క్లబ్లు ఏర్పాటు ద్వారా టూరిజం అభివృద్ధి చేయు అంశాలపై చర్చించారు. సమావేశంలో అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, సహాయ పర్యాటక శాఖ అధికారి సూర్య కిరణ్, పర్యాటక శాఖ డీఈ ధనరాజ్, జిల్లా పర్యాటక, యువజన సర్వీసుల శాఖ అధికారి రఘు, ఆర్కియాలజీ ఏడీ రాములు నాయక్, దేవాలయశాఖ ఈ ఓ మహేష్, విద్యాశాఖ ఏఎంఓ లక్ష్మణ్ పర్యాటకశాఖ ఏఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినిని పరామర్శిస్తున్న బొట్టు రమేష్

# అధైర్య పడొద్దు అండగా ఉంటా..

- పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్

అక్షర దర్బార్,కేసముద్రం : కేసముద్రం గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఆరో తరగతి విద్యార్థిని సంజన ఫుడ్ పాయిజన్ కు గురై మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కాగా, శుక్రవారం పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ విద్యార్థినిని పరామర్శించారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని గురుకుల అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

దుగ్గొండి: పక్షర దర్బార్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ తెలిపారు. ఫిబ్రవరి 2న హన్మకొండలో జరిగే బీసీ రాజకీయ యుద్ధబేరి సభ గోడ పత్రికను శుక్రవారం దుగ్గొండి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2న హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బూర హేమచంద్ గౌడ్, జిల్లా కక్కెర్ల సాంబయ్య గౌడ్, గైని మురళి గౌడ్, కామిశెట్టి ప్రశాంత్, బూర్గు బుచ్చయ్య,బూర్గు అశోక్ గౌడ్, కక్కెర్ల రాజు గౌడ్, చంద్రగిరి రమేష్, గైని కుమారస్వామి గౌడ్,పొగాకు మోహన్ గౌడ్, ధోనికెల రాజు, కాసగాని చందు,మాదారపు మధు, పొగాకు సమ్మయ్య, గుండెబోయిన కిషోర్,పిడిమల్ల కోటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ మహిళలకు ఆత్మీయ భరోసా ఇవ్వాలి

- బిజెపి నాయకుడు కుక్కల విజయ్ కుమార్



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని బిజెపి నాయకుడు కుక్కల విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించడం సంతోషదాయకమని అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలో వ్యవసా య ఆధారిత పనులపై ఆధారపడి బ్రతుకుతున్న మహిళలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని కోరారు.

# ఎన్నికల నియమావలిని పాటించాలి

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా పరిధిలో అభ్యర్థులు, ప్రజలు, రాజకీయ నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఉల్లంఘిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# ఉగాదిలోగా జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు

## ఐజేయూ డైరీ ఆవిష్కరణలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షరదర్బార్, నర్సంపేట: ఉగాదిలోగా జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే ( ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోదాటి గోపాలకృష్ణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రామచందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులు జన్నుస్వామి కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్, జిల్లా నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కలికోట శ్రీధర్, కందుల శ్రీధర్, ఎండి బాబర్, నిమ్మకాయల నరేష్ ,తరాల రవితేజ, కుక్కమూడి గణేష్ , సత్యనారాయణ,మోహన్, కిరణ్, జగదీష్, అమరేందర్, స్వామి, ప్రశాంత్, ప్రసాద్ రెడ్డి, రమేష్ , రాజు హరిప్రసాద్, చంద్ పాషా, శ్రీనివాస్, సోమేశ్వర్, మోహన్ , వికాస్, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



ఐజేయూ డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



# ఫ్రెండ్లీ పోలీస్ కు అద్దం పట్టేలా

- ఆదర్శంగా నిలుస్తున్న చెన్నూరు ఎస్సై వెంకటేశ్వర్ రావు

అక్షర దర్బార్, చెన్నూర్: పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే భాదితుల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహారిస్తూ, ఫ్రెండ్లీ పోలీస్ కు నిదర్శనంగా నిలుస్తున్నారు చెన్నూరు ఎస్సై వెంకటేశ్వర్ రావు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే ప్రతీ ఒక్కరి పట్ల తేడా చూపించకుండా కుర్చీ వేసి కూర్చోబెట్టి వివరాలు సేకరిస్తాడని, విధుల్లోనూ తనదైన శైలి ప్రదర్శిస్తాడని, కానిస్టేబుల్ స్థాయి నుండి నేడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయన మరో ఆరు నెలల్లో పదవీ విరమణ పొందాల్సిన ఉండగా, సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆయన కష్టపడి పోలీస్ ఉద్యోగం సాధించినప్పటికి, తన ఆది మూలాలను మరవకుండా సామాన్యులతో మమేకమై మర్యాదగా మసులుకుంటాడని, నేటికీ ఆయన సాధారణ జీవితాన్నే సాగిస్తూ, కింది స్థాయి పోలీస్ సిబ్బందిని ఎల్లవేళలా ప్రోత్సహిస్తాడని ఎస్సై వెంకటేశ్వర రావు తీరుపై తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తప్పుల తడకగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

- ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అవకతవకలు
- మాకు న్యాయం చేయండంటూ ఎంపీడీవోకు బాధితులు వినతి



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

అక్షర దర్బార్,శాయంపేట: శాయంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సర్వేయర్లు అవకతవకలకు పాల్పడ్డారని శాయంపేట గ్రామస్తులు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకొని ఎంపీడీవో ఫణింద్ర కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న కుటుంబాలకు, విదేశాలలో ఉన్న వారికి,ఇతర రాష్ట్రాలలో ఉన్న వాళ్లకు లబ్ధి చేకూర్చేలా సర్వే నిర్వహించారని ఆరో పించారు. అలాగే రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో కొందరి పేర్లు లేక పోవడంతో అధికారులు అవకతవకలకు పలుపడినట్లు భావిస్తున్నారు.

# కుంకుమేశ్వర ఆలయ చైర్మన్‌గా రాజేశ్వరరావు

- ఆలయ కమిటీని సన్మానించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆలయ కమిటీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అక్షర దర్బార్, పరకాల : దేవాలయాలు మనిషి మనిషిగా ముందుకు పోవడానికి దోహదపడతాయని, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు తో పాటు ధర్మకర్తల మండలి సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

# మీ సేవలు మరువలేం

- సీపీ అంబర్ అంబర్ కిషోర్ ఝా
- ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సన్మానం

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఎస్సైలు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ ను సీపీ అంబర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. మీ సేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, నిత్యం వ్యాయామం కోసం కొద్ది సమయాన్ని కేటాయించాలని సీపీ సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి, సురేంద్ర, ఆర్ఐలు సతీష్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐ శ్రవణ్, పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానిస్తున్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

# 5784.37 ఎకరాలు

- జనగామ జిల్లాలో సాగుకు యోగ్యంకాని భూములు
- లెక్క తేల్చిన అధికారులు
- వివరాలు వెల్లడించిన కలెక్టర్ రిజ్వాన్ పాషా

అక్షరదర్బార్, జనగామ: జనగామ జిల్లాలో సాగుకు యోగ్యంకాని భూముల లెక్కతేలింది. రైతు భరోసాని కేవలం సాగుకు యోగ్యమైన భూమికే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినందున అధికారులు సర్వే చేపట్టి సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించారు. 12 మండలాల్లోని, 176 రెవెన్యూ గ్రామాల పరిధిలో 5784.37 భూమి సాగుకు యోగ్యంగా లేదని గుర్తించామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా తెలిపారు. సాగుకు యోగ్యంకాని భూముల వివరాలను వెల్లడించారు.

| మండలం | పట్టదారు విస్తీర్ణము. | సాగుకి యోగ్యం కాని భూమి |
|---|---|---|
| చిల్పూర్ | 29110. | 575.25 |
| దేవరుప్పుల | 39580.22 | 376.07 |
| ఘన్ పూర్ (స్టే) | 30352.38. | 713.13 |
| కొడకండ్ల. | 22538.06 | 242.3 |
| లింగాల ఘన్ పూర్. | 36799.19. | 571.03 |
| నర్మెట్ట | 23637.16 | 138.03 |
| పాలకుర్తి. | 51018.29 | 245.3 |
| రఘునాథ పల్లె. | 48381.12 | 1087.2 |
| తరిగొప్పుల | 17997.13 | 68.11 |
| జాఫర్ గఢ్. | 30625.21 | 215.2 |
| జనగాం. | 37739.25 | 1120.34 |
| బచ్చన్నపేట. | 44474.12. | 429.27 |

# గుడుంబా స్వాధీనం చేసుకున్న పోలీసులు

అక్షర దర్బార్,శాయంపేట: శుక్రవారం ఉదయం శాయంపేట పిఎస్ పెట్రోలింగ్లో ఉన్న సిబ్బంది సుమారు 11 గంటల సమయంలో జోగంపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తూ కొప్పుల గ్రామంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు చేరుకోగానే అక్కడ వారికి ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా చేతిలో యూరియా సంచులతో కనపడగా వారిని విచారించగా అట్టి సంచుల్లో గుడుంబా అన్నదని 50 లీటర్ల గుడుంబాను పోలీసు వారు స్వాధీనం చేసుకున్నారు వెంటనే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నాట్టు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు.




గుడుంబాను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు